

# కృత్యపత్రాలు

# ప్రాథమిక స్థాయి

## లెవల్-1& 2

5వ తరగతి (ప్రథమ భాష)

తెలుగు



# తెలుగు – కృత్యపత్రాలు

## 5వ తరగతి (ప్రథమ భాష)

**లెవల్ - 1**

**1) పునశ్చరణ కార్యక్రమం**

**మరియు**

**లెవల్ -2**

**2) విద్యా సంవత్సరం 2020-21**

**పాఠం - 1 : మన జెండా**

**పాఠం - 2 : యాదగిరిగుట్ట**

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

## కృతజ్ఞతలు

తెలంగాణ రాష్ట్రంలో లాక్‌డౌన్ కొనసాగుతున్న సమయంలో విద్యార్థులకు లబ్ధి చేకూర్చడానికి రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ 2 నుండి 10వ తరగతి వరకు అన్ని సబ్జక్టులలో కృత్యపత్రాలను రూపొందించింది. వీటి రూపకల్పన కోసం ప్రోత్సహించిన **రాష్ట్ర విద్యాశాఖామాత్యులు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారికి; దిశానిర్దేశం చేసిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ శ్రీమతి చిత్రారామచంద్రన్ ఐ.ఏ.ఎస్. గారికి; పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, శ్రీమతి ఏ. శ్రీదేవసేన గారికి** ప్రత్యేక ధన్యవాదాలు.

అలాగే వీటి రూపకల్పన కోసం సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ విధానాల ద్వారా ఎప్పటికప్పుడు చర్చించి కృత్యపత్రాలను రూపొందించిన విషయనిపుణులకు, ఎడిటింగ్ చేసిన సభ్యులకు మరియు వీటిని అందంగా డి.టి.పి., లే అవుట్ & డిజైన్ చేసిన డి.టి.పి. ఆపరేటర్లకు రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు.

ఆగస్టు, 2020 | **సంచాలకులు,**
హైదరాబాదు. | ఎస్.సి.ఇ.ఆర్.టి, తెలంగాణ

# అభివృద్ధి కమిటీ

## ఛైర్ పర్సన్ :

**శ్రీమతి బి. శేషు కుమారి, డైరెక్టర్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.**

### సబ్జెక్టు ఇన్-ఛార్జ్

శ్రీమతి డా. గట్టు త్రివేణి, భాషోపాధ్యాయిని, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.

### సభ్యులు

శ్రీ పసుల ప్రతాప్, ప్రాథమిక పాఠశాల గిమ్మ, జైనత్ (మం), ఆదిలాబాదు జిల్లా.
శ్రీ బలగం రామ్మోహన్, ఎం.పి.యు.పి.ఎస్, కిర్గుల్ (కె), బాసర, నిర్మల్ జిల్లా.

### సమన్వయకర్తలు

శ్రీమతి తహసీన్ సుల్తాన, ప్రొఫెసర్ & హెడ్, సి&టి డిపార్టుమెంట్, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.
శ్రీమతి డా. గట్టు త్రివేణి, భాషోపాధ్యాయిని, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.

### సంపాదకులు

శ్రీ సువర్ణ వినాయక్, ఎస్.సి.ఇ.ఆర్.టి. తెలంగాణ, హైదరాబాదు.

### టెక్నికల్ సపోర్ట్

శ్రీ డి. కన్నయ్య, ఎస్.సి.ఇ.ఆర్.టి., తెలంగాణ, హైదరాబాదు.

# 5వ తరగతి (ప్రథమ భాష) - తెలుగు

## (4వ తరగతి భావనలు)

# లెవల్ - 1

## విషయసూచిక

| క్ర. సం. | పాఠం పేరు | విషయం / భావన | పేజి సంఖ్య |
|---|---|---|---|
| 1 | పదజాలం, వ్యాకరణాంశాలు | చదువడం, రాయడం | 1-2 |
| 2 | పదజాలం, వ్యాకరణాంశాలు | చదువడం, రాయడం | 3-4 |
| 3 | పదజాలం, వ్యాకరణాంశాలు | చదువడం, రాయడం | 5-6 |
| 4 | పదజాలం, వ్యాకరణాంశాలు | చదువడం, రాయడం | 7-8 |
| 5 | పదజాలం, వ్యాకరణాంశాలు | చదువడం, రాయడం | 9-10 |
| 6 | తెలంగాణ వైభవం | చదువడం, రాయడం – గేయాన్ని చదివి జతపరచడం, పట్టిక పూరించడం | 11-12 |
| 7 | పరమానందయ్య శిష్యులు | చదువడం, రాయడం – పేరా చదివి తప్పొప్పులను గుర్తించడం, ప్రశ్నలకు జవాబులు గుర్తించడం | 13-14 |
| 8 | వినాయకచవితి | చదువడం, రాయడం – పేరా చదివి ఖాళీలు పూరించడం, ప్రశ్నలకు జవాబులు గుర్తించడం | 15-16 |
| 9 | దేశమును ప్రేమించుమన్నా | చదువడం, రాయడం – గేయాన్ని చదివి ఖాళీలు పూరించడం, తప్పొప్పులను గుర్తించడం | 17-18 |
| 10 | చిన్నారికల | చదువడం, రాయడం – పేరా చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించడం, ఖాళీలు పూరించడం | 19-20 |
| 11 | సుమతి శతకం | చదువడం, రాయడం – పద్యపాదాలను వరుస క్రమంలో రాయడం, భావానికి తగిన పద్యపాదాన్ని రాయడం, వ్యతిరేకార్థక పదాలు రాయడం | 21-22 |
| 12 | నేను... గోదావరిని | చదువడం, రాయడం – పేరా చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించడం, ఖాళీలు పూరించడం | 23-24 |

| క్ర. సం. | పాఠం పేరు | విషయం / భావన | పేజి సంఖ్య |
|---|---|---|---|
| 13 | ఎలుక విందు | చదువడం, రాయడం – గేయం చదివి పదాలు రాయడం, ఖాళీలు పూరించడం, ప్రాస పదాలను గుర్తించడం | 25-26 |
| 14 | బొమ్మ గుర్రం | చదువడం, రాయడం – పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించడం, తప్పొప్పులు గుర్తించడం | 27-28 |
| 15 | మాటల ప్రయాణం | చదువడం, రాయడం – పేరా చదివి ఖాళీలు పూరించడం, తప్పొప్పులు గుర్తించడం | 29-30 |
| 16 | చదువడం, సృజనాత్మకత | పోస్టరు చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించడం. | 31-32 |
| 17 | చదువడం, సృజనాత్మకత | అపరిచిత గేయం చదివి పట్టిక పూరించడం, గేయం పొడిగించడం | 33-34 |
| 18 | చదువడం, సృజనాత్మకత | పేరా చదివి ప్రశ్నలకు జవాబులు గుర్తించడం, లేఖ రాయడం | 35-36 |

# 5వ తరగతి (ప్రథమ భాష) - తెలుగు

# విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ – 2)

## విషయసూచిక



| క్ర.సం. | పాఠం పేరు | కృత్యపత్రం - వివరణ | పేజి |
|---|---|---|---|
| 1 | మన జెండా | **సాధించాల్సిన సామర్థ్యాలు – అభ్యసన ఫలితాలు** | 1 |
| | | 1. ఉన్ముఖీకరణ చిత్రం – చిత్రాన్ని చూసి పదాలు రాయడం; ఇచ్చిన పేరాను చదివి ఖాళీలు పూరించడం | 2 |
| | | 2. అర్థ సంగ్రహణం/ పిల్లలూ ఇట్లా చేయండి – పాఠం చిత్రం చూసి చిత్రాలకు సంబంధించిన పదాలు గేయంలో గుర్తించడం; ఇచ్చిన పదాలను గుర్తించడం | 3 |
| | | 3. పాఠ్యాంశ విషయం – గేయం ఆధారంగా పదాలను జతపరచడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతంగా జవాబు రాయడం | 4 |
| | | 4. పాఠ్యాంశ విషయం – ఇచ్చిన భావానికి తగిన గేయ పాదాలను గుర్తించడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతంగా జవాబు రాయడం | 5 |
| | | 5. పాఠ్యాంశ విషయం – గేయ పాదాలను వరుస క్రమంలో రాయడం; ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతంగా జవాబులు రాయడం | 6 |
| | | 6. ధారాళంగా చదువడం–అర్థం చేసుకొని చెప్పడం, రాయడం – గేయ పంక్తులను గేయంలో గుర్తించి, వరుస క్రకమంలో రాయడం; ఇచ్చిన ప్రాస పదాలను గుర్తించడం; అపరిచిత పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం | 7-8 |
| | | 7. స్వీయరచన – ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతంగా జవాబులు రాయడం | 9-10 |
| | | 8. సృజనాత్మకత – ఇచ్చిన అంశంపై నినాదాలు రాయడం | 11-12 |
| | | 9. పదజాలం – వాక్యాల ఆధారంగా పదాలు రాయడం; పదాలకు అర్థాలు రాయడం | 13-14 |
| | | 10. భాషను గురించి తెలుసుకుందాం – నామవాచక, సర్వనామ, విశేషణ, క్రియాపదాలు పట్టికలో రాయడం | 15-16 |

| క్ర.సం. | పాఠం పేరు | కృత్యపత్రం - వివరణ | పేజి |
|---|---|---|---|
| 2 | యాదగిరిగుట్ట | **సాధించాల్సిన సామర్థ్యాలు – అభ్యసన ఫలితాలు** | 17 |
| | | 11. ఉన్ముఖీకరణ చిత్రం – చిత్రం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయడం | 18 |
| | | 12. అర్థ సంగ్రహణం/ పిల్లలూ ఇట్లా చేయండి – పేరా చదివి వాక్యాలకు సరిపోయే పదాలను గుర్తించడం; సమానార్థక పదాలు గుర్తించడం; ఇచ్చిన పదాలు గుర్తించడం | 19 |
| | | 13. పాఠ్యాంశ విషయం – పేరా చదివి వాక్యాలను సరిచేయడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతంగా జవాబు రాయడం | 20 |
| | | 14. పాఠ్యాంశ విషయం – పేరా చదివి పట్టిక పూరించడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతంగా జవాబు రాయడం | 21 |
| | | 15. పాఠ్యాంశ విషయం – పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం; ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతంగా జవాబులు రాయడం | 22-23 |
| | | 16. ధారాళంగా చదువడం–అర్థం చేసుకొని చెప్పడం, రాయడం – పాఠం చదివి పట్టిక పూరించడం, ప్రశ్నలకు జవాబులు రాయడం, ప్రశ్నలకు జవాబులు రాయడం; పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం | 24-25 |
| | | 17. స్వీయరచన – ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతమాటల్లో జవాబులు రాయడం | 26-27 |
| | | 18. సృజనాత్మకత – పోస్టరు తయారు చేయడం | 28-29 |
| | | 19. పదజాలం – వేరుగా ఉన్న పదాలను గుర్తించడం; సొంత వాక్యాలు రాయడం; పట్టికలోని పదాలతో వాక్యాలు రాయడం | 30-31 |
| | | 20. భాషను గురించి తెలుసుకుందాం – వాక్యాలు చదివి క్రియాపదాలను పట్టికలో రాయడం; వాక్యాలు చదివి కాలాలను గుర్తించడం | 32-33 |

## లెవల్ - 1

# పునశ్చరణ కార్యక్రమం

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**5వ తరగతి - ప్రథమ భాష**

**అంశం: పదజాలం, వ్యాకరణాంశాలు** **1వ కృత్యపత్రము**

**పదజాలం**

**అ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి.**

**1.** బంతి ఆకృతి గుండ్రంగా ఉంది.

ఎ) ఆకారం బి) వికారం సి) అధికారం

**2.** నేను జిలేబీలు అమితంగా ఇష్టపడతాను.

ఎ) తక్కువగా బి) కొద్దిగా సి) ఎక్కువగా

**3.** దశరథుని నందనుడు శ్రీరాముడు

ఎ) కొడుకు బి) మనుమడు సి) అల్లుడు

**4.** బతుకమ్మ ఆట ఆడిన తర్వాత చెరువులో నిమజ్జనం చేస్తారు

ఎ) అనుపుట బి) తీసుట సి) చూచుట

**5.** భారతదేశం భిన్న సంస్కృతులకు ప్రతీతి

ఎ) ప్రశంస బి) ప్రసిద్ధి సి) ప్రముఖం

**ఆ) కింది గళ్ళలో కొన్ని పదార్థాలున్నాయి. వాటిని రాయండి.**

| | | | |
|---|---|---|---|
| గు | జి | బా | పొం |
| లా | లే | దు | గ |
| బ్ | బి | షా | లి |
| జా | శ్రీ | కం | డ్ |
| మ్ | పా | య | సం |
| ల | డ్డు | కో | వా |

_______________ _______________

_______________ _______________

_______________ _______________

_______________ _______________

_______________ _______________

**భాషను గురించి తెలుసుకుందాం**

**అ) కింది పదాలలో అల్పప్రాణ, మహాప్రాణ అక్షరాలను గుర్తించి పట్టికలో రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కరం | ఖరం | రథం | శతం | ఝషం | జలం |
| పటం | పతనం | దండ | ధనం | బలపం | భవనం |
| ఘనం | గజం | కంచం | పింఛం | డంబం | ఢమరు |

| అల్పప్రాణాలు | మహాప్రాణాలు |
|---|---|
| | |

**ఆ) వ్యక్తుల, వస్తువుల, ప్రాంతాల పేర్లను తెలియజేసే వాటిని 'నామవాచకాలు' అంటారని తెలుసుకున్నారు కదా! కింది వాక్యాలలో నామవాచక పదాలు గుర్తించండి.**

1. ఉమ, రమ మల్లెపూలు కోశారు. ______________________
2. హైదరాబాదులో చార్మినారు ఉన్నది. ______________________
3. రాకేశ్‌కు ప్రథమ బహుమతి వచ్చింది. ______________________
4. సరిత ఏనుగు బొమ్మ కొన్నది. ______________________
5. రాణి,రాజు, ప్రవీణ్‌లు కొత్తబట్టలు కొన్నారు. ______________________

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**5వ తరగతి - ప్రథమ భాష**

**అంశం: పదజాలం, వ్యాకరణాంశాలు** **2వ కృత్యపత్రము**

---

**పదజాలం**

**అ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి.**

**1.** సకల ప్రాణులు <u>మహి</u> మీద జీవిస్తున్నాయి.

ఎ) చెట్టు బి) భూమి సి) నీరు

**2.** మా నాన్న నాకు కొండంత <u>ధీమా.</u>

ఎ) ధైర్యం బి) దైవం సి) దైన్యం

**3.** జాతీయ పతాకము దేశ గౌరవానికి <u>ప్రతీక.</u>

ఎ) మెప్పు బి) గుర్తు సి) పవిత్రం

**4.** సహజ ఎరువులతో పండిన పంట <u>పస</u> కలిగి ఉంటుంది.

ఎ) సారం బి కలుషితం సి) బలహీనం

**5.** హనుమంతుడు లంకకు <u>చనెను.</u>

ఎ) చూసెను బి) పోయెను సి) ముట్టెను

**ఆ) కింది గళ్ళలో కొన్ని జంతువులు ఉన్నాయి. వాటిని రాయండి.**

| | | | |
|---|---|---|---|
| ఆ | వు | జిం | క |
| పు | లి | క | మే |
| కు | క్క | న | సిం |
| గా | డి | ద | హం |

______________ ______________

______________ ______________

______________ ______________

______________ ______________

## భాషను గురించి తెలుసుకుందాం

**అ) నామవాచకానికి బదులుగా వాడేవి 'సర్వనామాలు' అంటారని తెలుసుకున్నారు కదా! కింది పదాలను చదివి పట్టికలో రాయండి.**

| | | | |
|---|---|---|---|
| అది | రాధ | కృష్ణానది | ఇవి |
| వీరు | అవి | జరీన | ఆమె |
| గుర్రం | హరీశ్ | చీమ | వేపచెట్టు |

| నామవాచక పదాలు | సర్వనామ పదాలు |
|---|---|
| | |

**ఆ) కింది వాక్యాలలో సర్వనామ పదాలను గుర్తించండి.**

1. రమణ పుస్తకం కొన్నాడు. అది కథల పుస్తకం.

   ________________________

2. సాంబయ్య, లక్ష్మి, రాజయ్యలు మాట్లాడుచున్నారు. అక్కడికి కోతి వచ్చింది.

   ________________________

3. లలిత పాటలు బాగా పాడుతుంది. ఆమె బాగా రాస్తుంది కూడా.

   ________________________

4. కృష్ణ పెళ్ళికి వెళ్ళాడు. అతడు లడ్డూలు తిన్నాడు.

   ________________________

5. ఆవు గడ్డి తిన్నది. అది పాలు ఇచ్చింది.

   ________________________

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 5వ తరగతి - ప్రథమ భాష

**అంశం: పదజాలం, వ్యాకరణాంశాలు** **3వ కృత్యపత్రము**

**పదజాలం**

**అ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.**

1. అపకారం
2. తరుణం
3. కొరత
4. కల్ల
5. అవని

**ఆ) కింది పదాలలో ముందు నుండి చదివితే ఒక అర్థం, వెనుక నుండి చదివితే మరొక అర్థం వచ్చే పదాలు దాగి ఉన్నాయి. వాటిని వెతికి రాయండి.**

ఉదా: పడగ - గడప

| | | |
|---|---|---|
| పలక | తాళం | రమ |
| రథం | కలం | ఉడుత |
| గంప | సన | బండ |
| ఆలయం | రకం | తల |
| కరుచు | కడప | రంగ |

**ఇ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు గుర్తించండి.**

**1.** వర్షాలకు <u>తరువులు</u> చక్కగా పెరుగుతాయి.

ఎ) చెట్లు బి) తరగతులు సి) జంతువులు

**2.** <u>నింగి</u>లో నక్షత్రాలు మెరుస్తున్నాయి.

ఎ) ఆకాశం బి) భూమి సి) సముద్రం

## భాషను గురించి తెలుసుకుందాం

**అ) పనిని తెలియజేసే పదాలను 'క్రియాపదాలు' అంటారని తెలుసు కదా! కొన్ని క్రియాపదాలను గుర్తించి సున్నా చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| పాప | ఏడుస్తున్నది | పొలం | అమ్మ |
| రైతు | చదువడం | పుస్తకం | కూర |
| నవ్వుతున్నారు | పెరుగు | పోసింది | చేయలేదు |

**ఆ) కింది వాక్యాలలో క్రియాపదాలను గుర్తించండి.**

1. అమల పండ్లు కొన్నది. ____________________
2. శంకర్ క్రికెట్ ఆడుతున్నాడు. ____________________
3. ప్రదీప్ చెప్పిన జోకుకు సూర్య నవ్వాడు. ____________________
4. బిట్టూ జారిపడ్డాడు. ____________________
5. భారతికి మామిడిపండ్లు ఇష్టమని చెప్పింది. ____________________

**ఇ) కింది పేరాలలో నామవాచక, సర్వనామ, క్రియాపదాలను గుర్తించి పట్టికలో రాయండి.**

మధు వ్యాసరచన పోటీలలో పాల్గొన్నాడు. శశికి క్యారమ్ ఆటలో ప్రథమ బహుమతి వచ్చింది. షబానా చక్కని ముగ్గు వేసింది. అమృత పాట పాడింది. ఆమెకు బహుమతి వచ్చింది. వీరందరు 5వ తరగతి చదువుతున్నారు. ప్రధానోపాధ్యాయులు అందరిని మెచ్చుకున్నారు. అక్కడి వాళ్ళంతా ఆనందించారు.

| నామవాచకం | సర్వనామం | క్రియ |
|---|---|---|
| | | |

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**5వ తరగతి - ప్రథమ భాష**

**అంశం: పదజాలం, వ్యాకరణాంశాలు** **4వ కృత్యపత్రము**

---

**పదజాలం**

**అ) కింద ఇచ్చిన పదాలతో వేరువేరు అర్థాలు వచ్చేలా వాక్యాలు రాయండి.**

ఉదా: ఎండలో నడిచినప్పుడు చెప్పులు వేసుకోకుంటే కాలుకు బొబ్బలు వస్తాయి.

నాకు కథ చెప్పు

పెరుగు

తెలుపు

కలుగు

**ఆ) కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. సాహసం
2. సుఖం
3. వేల్పు
4. భాసిల్లుట
5. నిజం

**ఇ) కింది పదాలలో ముందు నుండి చదివితే ఒక అర్థం, వెనుక నుండి చదివితే మరొక అర్థం వచ్చే పదాలు దాగి ఉన్నాయి. వాటిని రాయండి.**

| | |
|---|---|
| పంచె | ముదుత |
| ఓడ | తుంగ |

| | |
|---|---|
| పాపీ | వల |
| కండ | మునుక |
| పనస | దగ |

**భాషను గురించి తెలుసుకుందాం**

**అ) నామవాచకాల గుణాలను తెలిపే పదాలను 'విశేషణం' అంటారని తెలుసు కదా! కింది వాక్యాలలో విశేషణ పదాలను గుర్తించండి.**

1. నాగేందర్ అమ్మ బొమ్మను చక్కగా గీశాడు. ______________________
2. సుమతి తియ్యని జామకాయ ఇచ్చింది. ______________________
3. అంజలి పచ్చని గౌను వేసుకున్నది. ______________________
4. వీరయ్య బస్తా నిండా సన్న బియ్యం తెచ్చాడు. ______________________
5. చిలుక ముక్కు ఎర్రగా ఉన్నది. ______________________
6. పొట్లకాయ చాలా పొడవుగా ఉన్నది. ______________________

**ఆ) ప్రతి, ఆహా, ఓహో, అను మొదలైన పదాలను 'అవ్యయాలు' అంటారు. కింది వాక్యాలను చదివి అవ్యయాలను గుర్తించండి.**

1. ప్రతి దినం నేను పాలు తాగుతాను. ______________________
2. ఆహా! ఈ గులాబి ఎంత బాగా పూసింది. ______________________
3. అనుక్షణం చదువులో పోటీపడాలి. ______________________
4. ఓహో! అదా సంగతి. ______________________
5. అబ్బ! కథ ఎంత బాగుందో. ______________________

**రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు**

**పునశ్చరణ కార్యక్రమం - తెలుగు**

**5వ తరగతి - ప్రథమ భాష**

**అంశం: పదజాలం, వ్యాకరణాంశాలు** **5వ కృత్యపత్రము**

**పదజాలం**

**అ) కింది పదాలు చదువండి. ఏవైనా రెండు పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| ఉపకారం | అడవి | గొప్పదనం | వృథా |
| కీర్తి | సంపద | ప్రత్యేకం | శ్రమ |
| మొక్కలు | భూమి | సుఖం | సంతోషం |

**ఆ) కింది జంట పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.**

| | |
|---|---|
| ఇల్లు వాకిలి | చిటపట |
| కులమతాలు | పాడిపంటలు |
| ఊరువాడా | మంచి చెడ్డలు |

**ఇ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు గుర్తించండి.**

1. ఏ వస్తువును వృథా చేయకూడదు.

ఎ) దానం బి) వ్యర్థం సి) పొదుపు

2. మంచి పనులతో యశం వస్తుంది.

ఎ) కీర్తి బి) అవమానం సి) బలం

**భాషను గురించి తెలుసుకుందాం**

**అ) కింది పదాలు చదువండి. విరామ చిహ్నాలు గుర్తించండి.**

**1. వాక్యం పూర్తయిన వెంటనే దీనిని పెడతారు.**

ఎ) వాక్యాంత బిందువు (ఫుల్‌స్టాప్)

బి) స్వల్ప విరామ చిహ్నం (కామా)

సి) ప్రశ్నార్థకం

**2. స్వల్ప విరామ చిహ్నానికి ఇలాంటి గుర్తు ఉంటుంది.**

ఎ) . (ఫుల్‌స్టాప్)　　ఆ) , (కామా)　　ఇ) ? (ప్రశ్నార్థకం)

**3. ప్రశ్నార్థక వాక్యాల చివరన ఉండే గుర్తు ఏది?**

ఎ) .　　ఆ) ,　　ఇ) ?

**4. ఆశ్చర్యార్థక వాక్యాల చివర ఉండే గుర్తు ఏది?**

ఎ) .　　ఆ) ?　　ఇ) !

**5. కింది గుర్తులను దానికి సరిపడే దానితో జతపరచండి.**

| | |
|---|---|
| ప్రశ్నార్థకం | ( , ) |
| వాక్యాంత బిందువు | ( ! ) |
| ఆశ్చర్యార్థకం | ( ? ) |
| స్వల్ప విరామం | ( . ) |

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**5వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: తెలంగాణ వైభవం** **6వ కృత్యపత్రము**

**చదువడం**

**అ) కింది గేయాన్ని చదువండి. పదాలను జతపరచండి.**

పోతన్న కైతలో – పొంగపొరలిన భక్తి
రుద్రమ్మ చాటింది – నీ పరాక్రమ శక్తి
పాల్కురికి కవనాన – దేశిపదముల బాట
పలుకె బంగారమౌ – రామదాసు పాట

| | |
|---|---|
| రుద్రమ్మ | భక్తి |
| పాల్కురికి | పాట |
| పోతన్న | శక్తి |
| రామదాసు | దేశిపదములు |

**ఆ) కింది గేయాన్ని చదువండి. పట్టిక పూరించండి.**

ఎములాడ వేల్పునకు – కోడెమొక్కుల కొలుపు
జాన్‌పాడు సైదులు – పీరిదట్టీల మెరుపు
మెదకు చర్చిలో తళుకు – క్రీస్తు కథలను తెలుపు
తెలంగాణదీ నేర్పు – సామరస్యము నిలుపు

| క్ర.సం. | ప్రాంతం | ప్రత్యేకత |
|---|---|---|
| 1. | ఎములాడ | |
| 2. | జాన్‌పాడ్ | |
| 3. | మెదక్ చర్చి | |
| 4. | తెలంగాణ | |

**రాయడం**

అ) ఎములాడలో కోడె మొక్కులు చెల్లిస్తారు కదా! అలాగే మీ ఇంట్లో ఏదైనా సందర్భంలో చెల్లించే మొక్కుల గురించి రాయండి.

ఆ) ఆకాశాన్ని అంటేలా ఉన్న చార్మినారు గురించి తెలుసుకున్నారు కదా! అలాగే మీరు చూసిన ఎత్తైన ప్రదేశాల గురించి రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 5వ తరగతి - ప్రథమ భాష

**పాఠం పేరు: పరమానందయ్య శిష్యులు** **7వ కృత్యపత్రము**

**చదువడం**

**అ) కింది పేరాను చదువండి. తప్పొప్పులను గుర్తించండి.**

పరమానందయ్యకు పన్నెండు మంది శిష్యులు. ఒక రోజు ఆ శిష్యులందరూ పక్క ఊరికి పోవలసి వచ్చింది. తిరుగు ప్రయాణం అయ్యేసరికి చాలా చీకటి పడ్డది. ఆ ప్రయాణంలో ఒక వాగును దాటాల్సి వచ్చింది. శిష్యులందరికీ వాగును చూడగానే భయమయ్యింది. "ఎట్లా దాటాలి" అని కాలుగాలిన పిల్లుల్లా అటూ ఇటూ తిరగసాగారు.

1. పరమానందయ్యకు పన్నెండు మంది శిష్యులు ( )
2. ఒక రోజు శిష్యులందరూ పొలానికి పోవలసి వచ్చింది. ( )
3. తిరుగు ప్రయాణం అయ్యేసరికి చీకటి పడ్డది. ( )
4. శిష్యులు నదిని దాటాల్సి వచ్చింది. ( )
5. శిష్యులందరికీ వాగును చూడగానే ఎట్లా దాటాలి అని కాలుగాలిన పిల్లుల్లా అటూ ఇటూ తిరగసాగారు. ( )

**ఆ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి.**

పరమానందయ్య శిష్యుల్లో ఒకడు అందరికి ధైర్యం చెప్పి వాగు దగ్గరకు తీసుకొచ్చాడు. వాళ్ళు వాగులోకి దిగబోతు "మనం ఒకరి చేయి ఒకరం పట్టుకొని వాగు దాటుదాం" అన్నాడొకడు. "సరే" అన్నారు. అందరు కలిసి వాగును దాటారు. శిష్యుల్లో ఒకరికి "అందరం వాగు దాటామా?" అన్న అనుమానం వచ్చింది. "ఒరేయ్ మీరంతా వరుసలో నిలబడండి నేను లెక్కపెడతా అన్నాడు. అందరూ వరుసగా నిలబడ్డారు.

1. వాగు దగ్గరికి ఎవరు, ఏం చెప్పి తీసుకువచ్చాడు?

_______________________________________________

2. పరమానందయ్య శిష్యులు ఎందుకు భయపడ్డారు?

_______________________________________________

3. వాగులోకి ఎలా దిగారు?

---

4. ఒక శిష్యునికి ఏం అనుమానం వచ్చింది?

---

5. వరుసగా ఎందుకు నిలబడ్డారు?

---

**స్వీయరచన**

అ) పరమానందయ్య శిష్యులు వరుసగా నిలబడి లెక్కించారు కదా! అలా మీరు ఏఏ సందర్భాలలో, ఎందుకు వరుసగా నిలబడ్డారో రాయండి.

ఆ) "వాగు నిద్రపోలేదు" అని శిష్యుడు ఉరుక్కుంటూ వచ్చి చెప్పాడు కదా! అలా మీరు ఉరుక్కుంటూ వచ్చి చెప్పిన విషయాలు రాయండి.

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**5వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: వినాయకచవితి** **8వ కృత్యపత్రము**

**చదువడం**

**అ) కింది పేరాను చదువండి. ఖాళీలలో సరైన సమాధానం రాయండి.**

పూర్వం గజాసురుడనే రాక్షసుడు ఉండేవాడు. దేవతల కోరిక మేరకు పరమశివుడు గజాసురుణ్ణి సంహరించి కైలాసానికి తిరిగి వస్తున్నాడు. పార్వతీదేవికి ఈ శుభవార్త తెలిసింది. శివుడు వచ్చేలోగా స్నానం చేయాలనుకొంది. తను స్నానం చేస్తున్నప్పుడు గుమ్మం దగ్గర కాపలాగా ఎవరినైనా ఉంచాలనుకొంది. వెంటనే నలుగుపిండితో బాలుని బొమ్మ చేసి, దానికి జీవం పోసింది.

1. పూర్వం ________________ రాక్షసుడు ఉండేవాడు.
2. గజాసురుణ్ణి సంహరించినవాడు ________________
3. పార్వతీదేవికి ________________ తెలిసింది.
4. పార్వతీదేవి ________________ దగ్గర కాపలాగా ఎవరినైనా ఉంచాలనుకుంది.
5. నలుగు పిండితో ________________ చేసింది.

**ఆ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి.**

గణేశుడికి ఒక ఉపాయం తట్టింది. వెంటనే నారాయణ జపం చేస్తూ, శివపార్వతుల చుట్టూ భక్తితో మూడుసార్లు ప్రదక్షిణం చేశాడు. అంతే! ముల్లోకాల్లో ఉన్న మూడుకోట్ల యాభై లక్షల నదుల్లో స్నానం చేసిన ఫలితం వచ్చేసింది. గణేశుని సమయ స్ఫూర్తికి, బుద్ధి బలానికి శివపార్వతులు అమితానందపడ్డారు.

1. ఒక ఉపాయం ఎవరికి తట్టింది?

________________________________________

2. గణేశుడు ఏ జపం చేస్తూ ఏం చేశాడు?

________________________________________

3. గణేశుడు ఎన్నిసార్లు, ఎవరి చుట్టూ ప్రదక్షిణం చేశాడు?

________________________________________

4. గణేశునికి ఎన్ని నదుల్లో చేసిన ఫలితం వచ్చింది?

______________________________

5. శివపార్వతులు ఎందుకు అమితానందపడ్డారు?

______________________________

## రాయడం

**అ) వినాయకచవితి సంబరంగా జరుపుకుంటాం కదా! అట్లాగే మీ ఇంట్లో సంబరంగా జరుపుకొనే పండుగ గురించి రాయండి.**

**ఆ) గణేశుడిని చూసి తల్లిదండ్రులు ఆనందపడ్డారు కదా! అలాగే మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు ఆనందపడ్డ సందర్భాలు రాయండి.**

**రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు**

**పునశ్చరణ కార్యక్రమం - తెలుగు**

**5వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: దేశమును ప్రేమించుమన్నా** **9వ కృత్యపత్రము**

**చదువడం**

**అ) కింది గేయ పాదాలను చదువండి. ఖాళీలను పూరించండి.**

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వట్టి మాటలు కట్టిపెట్టోయి
గట్టిమేల్ తలపెట్టవోయి

పాడి పంటలు పొంగిపొర్లే
దారిలో నువు పాటు పడవోయి
తిండి కలిగితె కండ కలదోయి
కండ కలవాడేను మనిషోయి

1. దేశమును ______________మన్నా
2. వట్టి మాటలు ______________
3. ______________ పొంగిపొర్లే
4. తిండి కలిగితె ______________ కలదోయి
5. కండ కలవాడేను______________

**ఆ) కింది గేయ పాదాలను చదువండి. తప్పొప్పులను గుర్తించండి.**

దేశాభిమానము నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయి
పూనియేదైనాను, వొకమేలు
కూర్చి జనులకు చూపవోయి

1. దేశాభిమానము ఉందని వట్టి గొప్పలు చెప్పకూడదు ( )
2. జనులకు మేలు చేయాలి. ( )
3. సొంత లాభం మానుకోకూడదు ( )

4. పొరుగు వాడికి తోడుపడాలి ( )

5. దేశమంటే మట్టియే ( )

**రాయడం**

**అ) "దేశి సరుకులు నింపాలి" అంటే ఏమిటో రాయండి.**

**ఆ) పొరుగువాడికి ఏవిధంగా తోడుపడవచ్చు?**

**ఇ) చెట్టాపట్టాల్ పట్టుకొని దేశస్థులంతా ఎందుకు నడవాలి?**

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**5వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: చిన్నారి కల** **10వ కృత్యపత్రము**

**చదువడం**

**అ) కింది పేరా చదువండి. సరైన జవాబులను గుర్తించండి.**

ప్రజ్ఞకు ఆ రోజు కొత్త పుస్తకాలు వచ్చాయి. తన వద్ద చాలా కథల పుస్తకాలు కూడా ఉన్నాయి. కథల పుస్తకాలు, తరగతి పుస్తకాలకు సదురుకోవాలనుకున్నది. పుస్తకాల అల్మార పైభాగం ఖాళీ చేయాలి. ప్రజ్ఞ కాగితపు సంచులన్నీ చెత్తబుట్టలో పారేసింది. అల్మార లోపల పుస్తకాలను చక్కగా సదిరింది. అలసిపోయిన ప్రజ్ఞ తనకిష్టమైన కథల పుస్తకం చదువుకుంటూ నిద్రపోయింది.

1. **ప్రజ్ఞ వద్ద చాలా పుస్తకాలు ఇవి ఉన్నాయి?**

   ఎ) కథల పుస్తకాలు   బి) బొమ్మల పుస్తకాలు   సి) పద్యాల పుస్తకాలు

2. **ప్రజ్ఞ పుస్తకాలు ఎక్కడ సదిరింది?**

   ఎ) సంచిలో   బి) అల్మారలో   సి) పెట్టెలో

3. **కాగితపు సంచులన్నీ ఎక్కడ పారేసింది?**

   ఎ) చెత్తబుట్టలో   బి) పెరట్లో   సి) వీధిలో

4. **ప్రజ్ఞ ఏ పుస్తకం చదువుతూ నిద్రపోయింది?**

   ఎ) బొమ్మల పుస్తకం   బి) కథల పుస్తకం   సి) పాటల పుస్తకం

5. **పుస్తకాల అల్మార పైభాగం ఎలా ఉంది?**

   ఎ) దుమ్ముతోని   బి) దుస్తులతోని   సి) పుస్తకాలతోని

**ఆ) కింది పేరా చదువండి. సరైన జవాబుతో ఖాళీలను పూరించండి.**

ప్లాస్టిక్ వస్తువులు, సంచులు ఎన్ని సంవత్సరాలైనా నశించకుండా భూమి పొరల్లో అట్లాగే ఉండి, పంటలు పండకుండా చేస్తాయి. ఈ ప్లాస్టిక్/ పాలిథీన్ సంచులు చెరువులు, కాలువలు, జలాశయాల్లో ఉండి నీటిలో ఉన్న చేపలు, కప్పలు, తాబేళ్ళను చనిపోయేటట్లుచేస్తున్నాయి. కాలుష్యానికి కారణాలవుతున్నాయి. పోనీ, వాటిని కాల్చేదాకా అని అనుకుంటే కరిగిన ఆ ప్లాస్టిక్ నుండి విషవాయువులు విడుదలై జీవకోటికి ముప్పు జరిగే ప్రమాదం ఉన్నది.

1. ఎన్ని సంవత్సరాలైనా నశించకుండా ఉండేవి ____________

2. ప్లాస్టిక్ భూమి పొరల్లో అట్లాగే ఉండి, ____________ పండకుండా చేస్తాయి.

3. ప్లాస్టిక్ చెరువులు, కాలువలు, జలాశయాల్లో ఉండి నీటిలో ఉన్న ____________, ____________, ____________ చనిపోయేటట్లు చేస్తున్నాయి.

4. కాలుష్యానికి కారణం ____________ అవుతున్నాయి.

5. ప్లాస్టిక్ నుండి ____________ విడుదలవుతాయి.

**రాయడం**

**అ) చెట్లను నరకడం వలన కలిగే నష్టాలను రాయండి.**

**ఆ) "ప్రకృతి వనరులు మనిషి అవసరాలకు కావలసినంతగా ఉన్నాయి. కాని వృథా చేసేంతగా లేవు" అని గాంధీగారు అన్నారు. మీకు ఏమి అర్థమైందో రాయండి.**

**ఇ) మన ఇంట్లో ఏఏ వస్తువులను దాచి పెట్టుకుంటాము? ఎందుకో రాయండి.**

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 5వ తరగతి - ప్రథమ భాష

**పాఠం పేరు: సుమతీ శతకం** **11వ కృత్యపత్రము**

**చదువడం**

**అ) కింది పద్యంలో తారుమారైన పద్య పాదాలను వరుస క్రమంలో రాయండి.**

నేరము లెన్నడను గలుగనేరవు మఱియా
కూరిమి గల దినములలో
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ
కూరిమి విరసంబైనను

**ఆ) కింది పద్యాన్ని చదువండి. భావానికి తగిన పద్య పదాన్ని రాయండి.**

చీమలు పెట్టిన పుట్టలు
పాములకిరవైనయట్లు పామరుఁడు తగన్
హేమంబు కూడఁ బెట్టిన
భూమీశులపాలఁ జేరు భువిలో సుమతీ.

**భావం:** అత్యాశతో ధనాన్ని కూడబెడితే అది రాజుల పాలవుతుంది.

---

**ఇ) కింది పద్యాన్ని చదువండి. ఇచ్చిన పదాలకు వ్యతిరేకార్థక పదాలు పద్యంలో దాగి ఉన్నాయి. వెతికి రాయండి.**

**( కోపం, మిత్రుడు, సంతోషం, స్వర్గం, కుమతి )**

తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
దన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ.

కోపం ×

మిత్రుడు ×

సంతోషం ×

స్వర్గం ×

కుమతి ×

**స్వీయరచన**

**అ) ఎవరు చెప్పినా వినాలి. తొందరపడకూడదు. ఆలోచించి నిర్ధారించుకోవాలి. ఎందుకో రాయండి.**

**ఆ) "సంతోషంగా ఉంటే అదే స్వర్గము" అంటారు కదా! మీకు ఏ ఏ విషయాల్లో సంతోషం కలుగుతుందో రాయండి.**

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 5వ తరగతి - ప్రథమ భాష


**పాఠం పేరు: నేను... గోదావరిని** **12వ కృత్యపత్రము**

**చదువడం**

**అ) కింది పేరా చదువండి.**

కోటిలింగాలు భారతదేశాన్ని సగభాగం దాక పరిపాలించిన శాతవాహనుల తొలి రాజధాని. ఇక్కడికి ఎంతోమంది బౌద్ధభిక్షులు వచ్చేవాళ్ళు. ఇక్కడ క్రీ.శ. 1వ శతాబ్దంలో హాలుడనే రాజు 700 కథలతో "గాథాసప్తశతి" పేరుమీద ప్రాకృత భాషలో సంకలనం చేశాడు. పాత చరిత్రకారుడు మెగస్తనీసు 'ఇండికా' అనే గ్రంథంలో భారతదేశంలో తను చూసిన గొప్ప కోటగోడల నగరంలో కోటిలింగాలు ఒకటని రాశాడు.

1. కోటిలింగాలు ఎవరి రాజధాని?

_______________________________

2. బౌద్ధ భిక్షులు ఎక్కడికి వచ్చెటోళ్ళు?

_______________________________

3. గాథాసప్తశతిని ఎవరు, ఎన్ని కథలలో సంకలనం చేశారు?

_______________________________

4. కోట గోడల నగరం ఏది?

_______________________________

5. మెగస్తనీసు ఎవరు? ఏ గ్రంథం రాశాడు?

_______________________________

**ఆ) కింది పేరా చదువండి. ఖాళీలను పూరించండి.**

సమస్త జీవకోటికి మూలాధారం నీరు. ప్రపంచ నాగరికతలకు మూలం నీరు. నీటికి ఆధారమైన నదిని నేను. నా పేరు గోదావరి. మహారాష్ట్రలోని త్ర్యయంబకం దగ్గర నా జన్మస్థానం. హిమాలయాల్లో పుట్టిన గంగానది వలెనే ఎక్కువ దూరం ప్రయాణం చేసే దక్షిణ భారతదేశ నదిని. నన్ను అందరు "దక్షిణ గంగ" అని పిలుస్తారు. నన్ను 'తెలివాహ' నది అని కూడా అంటారు. ఎందుకంటే నేను తెల్లగా ఉంటాను కాబట్టి.

1. సమస్త జీవకోటికి __________________ నీరు.

2. గోదావరి నది జన్మస్థానం __________________

3. దక్షిణ గంగ __________________

4. గోదావరి నదిని __________________ అని కూడా అంటారు.

5. 'తెలివాహ' నది అనగా __________________

**స్వీయరచన**

**అ) గోదావరి నదిలో విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది కదా! నదులతో కలిగే ఇతర ఉపయోగాలు రాయండి.**

**ఆ) గోదావరి నది మీద రాయపట్నం వద్ద వంతెన కట్టారు కదా! ఇలా వంతెనలు కట్టడం వలన లాభాలు ఏమిటో రాయండి.**

**ఇ) నదుల నీరు కలుషితం కాకుండా కాపాడాలంటే ఏం చేయాలో రాయండి.**

**రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు**

**పునశ్చరణ కార్యక్రమం - తెలుగు**

**5వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: ఎలుక విందు** **13వ కృత్యపత్రము**

**చదువడం**

**అ) కింది గేయం చదువండి. తినుబండారాలు/ పిండిపదార్థాల పేర్లు రాయండి.**

మర్మరాలు చక్కిలాలు అటుకులున్నవీ
మణుగుబూరె పూర్ణాలు అరిసెలున్నవీ
వంట ఇంటి నుండి నేతి వాసనొచ్చెనూ
వాసనతో పిల్లినోట నీరు వచ్చెనూ

__________ __________ __________ __________

__________ __________ __________ __________

**ఆ) గేయం చదువండి. ఖాళీలను పూరించండి.**

గదులలోన రంగైన బొమ్మలున్నవీ
కుర్చీలు మంచాలు బల్లలున్నవీ

ఉయ్యాల మంచాలు ఊగుతున్నవీ
ఎలుక పిల్లలే వాటిని లాగుతున్నవీ

గదులలోన ధాన్యాలు నిండియున్నవీ
గోధుమల బియ్యాల రాసులున్నవీ

1. గదులలో రంగైన ____________లున్నవీ
2. ____________ ఊగుతున్నవీ
3. ____________ వాటిని లాగుతున్నవీ
4. గదులలోన ____________ నిండియున్నవీ
5. ____________ రాసులున్నవీ

**ఇ) కింది గేయం చదువండి. ప్రాస పదాలు గుర్తించి, రాయండి.**

ఎలుక వచ్చి పిల్లిబావ నేమనన్నదీ?
అలుక వీడి తన యింటికి రమ్మనన్నదీ

అసలు పిల్లి అలిగి యేల కూరుచున్నదీ
ఎలుక పిల్ల ఎన్నడేమి పెట్టలేదనీ

విందుచేతు నేడు నీవు రమ్మనన్నదీ
ఎలుక మాటలాకు పిల్లి నవ్వుకొన్నదీ

____________ ____________ ____________

____________ ____________ ____________

## రాయడం

**అ) మీ ఇంటికి అతిథి వస్తే ఎలా గౌరవిస్తారో రాయండి.**

**ఆ) మీరు ఏ ఏ సందర్భాలలో విందు భోజనానికి వెళ్ళారు? అక్కడ ఏమేమి ఉంటాయి?**

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**5వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: బొమ్మ గుర్రం** **14వ కృత్యపత్రము**

---

**చదువడం**

**అ) కింది పేరాను చదువండి.**

రాములమ్మ తండ్రి సుత్తెలు, పట్టుకార్ల వంటి సామాన్లు తయారుచేసి అమ్మేవాడు. రాములమ్మ తల్లి బొమ్మ గుర్రాలు తయారుచేసేది. ఆమె వాటిని రంగురంగుల బట్ట ముక్కలతో కుట్టేది. చిన్న చిన్న అద్దాలు, రిబ్బన్లతో వాటిని సింగారించేది. ఇట్లా తయారు చేసిన గుర్రాలను ఆమె రోడ్డు పక్కన వరుసగా ఉంచేది.

1. **రాములమ్మ తండ్రి ఏమి తయారుచేసి అమ్మేవాడు?**

   ఎ) సుత్తెలు, పట్టుకార్లు బి) చెంబులు, బిందెలు సి) చెంచాలు, గంటెలు

2. **రాములమ్మ తల్లి ఏమి తయారుచేసేది?**

   ఎ) కుక్క బొమ్మలు బి) గుర్రం బొమ్మలు సి) పులి బొమ్మలు

3. **రాములమ్మ తల్లి బొమ్మలను వేటితో తయారుచేసేది?**

   ఎ) బట్ట ముక్కలతో బి) కాగితంతో సి) కర్రతో

4. **బొమ్మ గుర్రాలను ఇలా సింగారించేది?**

   ఎ) అద్దాలు, రిబ్బన్లతో బి) పూసలు, ఆకులతో సి) రంగులు, గింజలతో

5. **బొమ్మ గుర్రాలను ఇక్కడ పెట్టి అమ్మేవారు**

   ఎ) దుకాణంలో బి) జాతరలో సి) రోడ్డు పక్కన

**ఆ) కింది పేరాను చదువండి. తప్పొప్పులను గుర్తించండి.**

రాములమ్మ వాళ్ళ నాన్న పొడుగ్గా ఉండేవాడు. ఆయనకి పెద్ద పెద్ద మీసాలుండేవి. తలపాగ చుట్టుకొనేవాడు. రాములమ్మ వాళ్ళ అమ్మ ఎన్నో కుచ్చులున్న లెహంగా వేసుకునేది. గలగలలాడే ఎన్నో నగలు పెట్టుకునేది. ఆమె నడుస్తుంటే ఇవన్నీ సన్నగా శబ్దం చేసేవి. రాములమ్మ కూడా, అమ్మతీరుగ ఒక చిన్న గగ్గెర వేసుకునేది.

1. రాములమ్మ వాళ్ళ నాన్న పొట్టిగా ఉండేవాడు ( )
2. రాములమ్మ వాళ్ళ నాన్నకు పెద్ద మీసాలుండేవి ( )
3. రాములమ్మ వాళ్ళ అమ్మ కుచ్చుల లెహంగా వేసుకునేది ( )
4. రాములమ్మ వాళ్ళ అమ్మ గలగలలాడే నగలు పెట్టుకునేది కాదు ( )
5. రాములమ్మ చిన్న గగ్గెర వేసుకొనేది ( )

## స్వీయరచన

**అ) మీరు ఏ వస్తువులతో ఎలా ఆడుకుంటావో తెలుపుతూ రాయండి.**

**ఆ) రాములమ్మ అమ్మ మాట విని బొమ్మను ఇచ్చివేసిందికదా! అలా మీరు కూడా అమ్మ మాట విని చేసిన పనుల గురించి రాయండి.**

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**5వ తరగతి - ప్రథమ భాష**

**పాఠం పేరు: మాటల ప్రయాణం** **15వ కృత్యపత్రము**

---

**చదువడం**

**అ) కింది పేరాను చదువండి.**

"పిన్ (PIN) అంటే "పోస్టల్ ఇండెక్స్ నంబరు". ఆ ఆరంకెల సంఖ్యలో ఎడమ నుండి కుడికి మొదటి అంకె రాష్ట్రాన్ని, రెండో–మూడో అంకెలు జిల్లాను, చివరి మూడంకెలు తపాలా కార్యాలయాన్ని సూచిస్తాయి. పిన్‌కోడ్ ఆధారంగా మా దగ్గరకు వచ్చిన ఉత్తరాలను ప్రాంతాలవారీగా విభజించి మూటలు కట్టి బస్సులు, రైళ్ళు, ఓడలు, విమానాల ద్వారా ఆయా ప్రాంతాలకు పంపిస్తాం. అట్ల చేరిన ఉత్తరాలను పోస్ట్‌మ్యాన్‌ల ద్వారా వారి వారి చిరునామాలకు చేరవేస్తాం.

1. పిన్ (PIN) అంటే ____________________
2. పిన్‌లోని మొదటి అంకె ____________________ సూచిస్తుంది.
3. రెండో – మూడో అంకెలు ____________________ను సూచిస్తాయి.
4. చివరి మూడు అంకెలు ____________________ను సూచిస్తాయి.
5. ఉత్తరాల చిరునామాల ప్రకారం చేరవేసేవారిని ____________________ అంటారు.

**ఆ) కింది పేరాను చదువండి. తప్పొప్పులను గుర్తించండి.**

మన తపాలా వ్యవస్థ ప్రపంచంలోనే అతి పెద్దది. దాదాపు లక్షా యాభై వేల పైన పోస్టాఫీసులతో సేవలందిస్తున్నది. అంతేకాదు ఇది చాలా అగ్గువ కూడా. కేవలం యాభై పైసల కార్డుతో దేశంలో ఎక్కడికైనా సమాచారం పంపించవచ్చు. ఎక్కువ సమాచారం పంపాలనుకుంటే ఇన్‌లాండ్ లెటర్, కవర్ల ద్వారా పంపవచ్చు. కవర్ల బరువును బట్టి స్టాంపులు అతికిస్తే చాలు.

1. మన తపాలా వ్యవస్థ ప్రపంచంలోనే అతి చిన్నది. ( )
2. లక్షా యాభై వేల పైన పోస్టాఫీసులున్నాయి. ( )
3. యాభై పైసల కార్డుతో దేశంలో ఎక్కడికైనా సమాచారం పంపవచ్చు. ( )
4. కవర్ల బరువును బట్టి స్టాంపులు అతికించాలి. ( )
5. పోస్టాఫీసు సేవలు చాలా ఖరీదు. ( )

**రాయడం**

అ) పోస్టాఫీసు సమాజానికి సేవలందిస్తున్నది అని తెలుసుకున్నారు కదా! అలాగే సమాజానికి సేవలందించే ఇతర కార్యాలయాల గురించి రాయండి.

ఆ) డేవిడ్ ఉత్తరం చదివి తన తల్లి లీనాకు వినిపించాడు కదా! అలా నీవు పెద్దవారికి చదివి వినిపించిన అంశం గురించి, వారి స్పందన గురించి రాయండి.

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

### పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**5వ తరగతి - ప్రథమ భాష**

**అంశం: చదువడం, సృజనాత్మకత** **16వ కృత్యపత్రము**

---

**చదువడం**

అ) కింది పోస్టర్‌ను చదువండి. జవాబులు గుర్తించి, రాయండి.

**శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం**

భద్రాచలం, ఖమ్మం జిల్లా

**కల్యాణోత్సవం**

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భద్రాచలంలో తేది: 02.04.2021 రోజున శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణాన్ని నిర్వహిస్తారు. కాబట్టి భక్త జనులందరూ పాల్గొని కల్యాణాన్ని తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించి భగవంతుని అనుగ్రహాన్ని పొందగలరని కోరడమైనది.

కల్యాణం జరిగే తేది: 02.04.2021

సమయం: మధ్యాహ్నం 12.00 గంటలకు

స్థలం: శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం, భద్రాచలం, ఖమ్మం

ఇట్లు
ఆలయ కమిటీ
శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం,
భద్రాచలం.

1. పోస్టర్ దేని గురించి తెలియజేస్తున్నది?

______________________________

2. పోస్టర్ ఎందుకోసం అతికించారు.

______________________________

3. కల్యాణం ఎన్ని గంటలకు జరుగుతుంది?

______________________________

4. కల్యాణం ఎక్కడ జరుగుతుంది?

______________________________

5. కల్యాణోత్సవాన్ని ఎవరు జరిపిస్తున్నారు?

______________________________

**సృజనాత్మకత**

అ) మీ ఊరిలో జరిగే ఉత్సవాలను గురించి పోస్టర్ తయారు చేయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

### 5వ తరగతి - ప్రథమ భాష

**అంశం: చదువడం, సృజనాత్మకత** **17వ కృత్యపత్రము**

**చదువడం**

అ) కింది గేయం చదువండి. బుడుగులు/ పిల్లలు ఏం చేస్తారో చెప్పండి. కింది పట్టికలో రాయండి.

పిడుగులం
మేం బుడుగులం ॥
నింగికి నేలకు నిచ్చెనలం
విశ్వప్రేమకు వారసులం ॥
బంకమట్టితో బండ్లను చేస్తాం
ఇసుకతోనే మేం కోటలు కడతాం ॥
రావి ఆకులతో బూరలు చేస్తాం
కొబ్బరాకులతో రాకెట్లేస్తాం ॥
వానొస్తే మేం గంతులు వేస్తాం
కత్తి పడవలే సొంపుగ చేస్తాం ॥
ఆటలు పాటలు కథలు చెపితే
మానకుండ మేం బడికే పోతాం ॥
పిడుగులం
మేం బుడుగులం ॥

| బుడుగులు/ పిల్లలు | చేసేపని |
|---|---|
| 1. బంకమట్టితో | 1. |
| 2. ఇసుకతోనే మేం | 2. |
| 3. రావి ఆకులతో | 3. |
| 4. కొబ్బరాకులతో | 4. |
| 5. వానొస్తే మేం | 5. |
| 6. కత్తి పడవలే | 6. |

**సృజనాత్మకత**

**అ) గేయాన్ని పొడిగించండి.**

పిడుగులం

మేం బుడుగులం

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు

## పునశ్చరణ కార్యక్రమం - తెలుగు

**5వ తరగతి - ప్రథమ భాష**

**అంశం: చదువడం, సృజనాత్మకత** **18వ కృత్యపత్రము**

---

**చదువడం**

**అ) కింది పేరాను చదువండి.**

ప్రపంచ వ్యాప్తంగా కరోనా (కోవిడ్-19) వైరస్ వ్యాప్తి చెందింది. అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ప్రజలంతా భయంతో వణికిపోయారు. మన రాష్ట్రంలో కూడా ఈ వ్యాధి సంక్రమించింది. జ్వరం, దగ్గడం, తుమ్మడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం వంటి లక్షణాలు ఈ వ్యాధికి ఉంటాయి. ఇతరులను కలువకపోవడం, జ్వరంతో ఉన్నవారికి దూరంగా ఉండడం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు చేతిరుమాలును అడ్డంగా పెట్టుకోవడం, చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం వలన ఈ వ్యాధి సోకకుండా ఉంటుంది. ఈ వ్యాధి సోకకుండా ఉండడానికి ప్రభుత్వం చేపట్టే పనులకు అందరం సహకరించాలి.

1. **ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందిన వ్యాధి ఏది?**

   ఎ) చికున్‌గున్యా బి) కరోనా వైరస్ సి) కలరా

2. **కరోనా లక్షణం కానిది ఏది?**

   ఎ) జ్వరం బి) దగ్గడం సి) చేతులు వణకడం

3. **చేతులను ఎలా శుభ్రపరచాలి?**

   ఎ) సబ్బుతో కడగాలి బి) రంగుతో కడగాలి సి) అత్తరుతో కడగాలి

4. **దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు ఇలా చేయాలి?**

   ఎ) చేతిరుమాలు అడ్డంగా పెట్టుకోవాలి

   బి) ఎక్కడికైనా వెళ్ళాలి

   సి) అక్కడే గట్టిగా దగ్గడం, తుమ్మడం చేయాలి

5. **ప్రభుత్వం చేపట్టే పనులకు అందరం ఏమి చేయాలి?**

   ఎ) అడ్డు చెప్పాలి బి) సహకరించాలి సి) ఏమి చేయకుండా ఉండాలి

**సృజనాత్మకత**

అ) కరోనా వ్యాధి గురించి మీ మిత్రునికి/ మిత్రురాలికి లేఖ రాయండి.

**లెవల్ - 2**

# విద్యా సంవత్సరం 2020-21

**పాఠం - 1 : మన జెండా**

**పాఠం - 2 : యాదగిరిగుట్ట**

# 5వ తరగతి (ప్రథమ భాష) - తెలుగు

# విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ – 2)

## విషయసూచిక


| క్ర.సం. | పాఠం పేరు | కృత్యపత్రం - వివరణ | పేజి |
|---|---|---|---|
| 1 | మన జెండా | **సాధించాల్సిన సామర్థ్యాలు – అభ్యసన ఫలితాలు** | 1 |
| | | 1. ఉన్ముఖీకరణ చిత్రం – చిత్రాన్ని చూసి పదాలు రాయడం; ఇచ్చిన పేరాను చదివి ఖాళీలు పూరించడం | 2 |
| | | 2. అర్థ సంగ్రహణం/ పిల్లలూ ఇట్లా చేయండి – పాఠం చిత్రం చూసి చిత్రాలకు సంబంధించిన పదాలు గేయంలో గుర్తించడం; ఇచ్చిన పదాలను గుర్తించడం | 3 |
| | | 3. పాఠ్యాంశ విషయం – గేయం ఆధారంగా పదాలను జతపరచడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతంగా జవాబు రాయడం | 4 |
| | | 4. పాఠ్యాంశ విషయం – ఇచ్చిన భావానికి తగిన గేయ పాదాలను గుర్తించడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతంగా జవాబు రాయడం | 5 |
| | | 5. పాఠ్యాంశ విషయం – గేయ పాదాలను వరుస క్రమంలో రాయడం; ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతంగా జవాబులు రాయడం | 6 |
| | | 6. ధారాళంగా చదువడం–అర్థం చేసుకొని చెప్పడం, రాయడం – గేయ పంక్తులను గేయంలో గుర్తించి, వరుస క్రమంలో రాయడం; ఇచ్చిన ప్రాస పదాలను గుర్తించడం; అపరిచిత పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం | 7-8 |
| | | 7. స్వీయరచన – ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతంగా జవాబులు రాయడం | 9-10 |
| | | 8. సృజనాత్మకత – ఇచ్చిన అంశంపై నినాదాలు రాయడం | 11-12 |
| | | 9. పదజాలం – వాక్యాల ఆధారంగా పదాలు రాయడం; పదాలకు అర్థాలు రాయడం | 13-14 |
| | | 10. భాషను గురించి తెలుసుకుందాం – నామవాచక, సర్వనామ, | 15-16 |

| క్ర.సం. | పాఠం పేరు | కృత్యప్రతం - వివరణ | పేజి |
|---|---|---|---|
| | | విశేషణ, క్రియాపదాలు పట్టికలో రాయడం | |
| 2 | యాదగిరిగుట్ట | **సాధించాల్సిన సామర్థ్యాలు – అభ్యసన ఫలితాలు** | 17 |
| | | 11. ఉన్ముఖీకరణ చిత్రం – చిత్రం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయడం | 18 |
| | | 12. అర్థ సంగ్రహణం/ పిల్లలూ ఇట్లా చేయండి – పేరా చదివి వాక్యాలకు సరిపోయే పదాలను గుర్తించడం; సమానార్థక పదాలు గుర్తించడం; ఇచ్చిన పదాలు గుర్తించడం | 19 |
| | | 13. పాఠ్యాంశ విషయం – పేరా చదివి వాక్యాలను సరిచేయడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతంగా జవాబు రాయడం | 20 |
| | | 14. పాఠ్యాంశ విషయం – పేరా చదివి పట్టిక పూరించడం; ఇచ్చిన ప్రశ్నకు ఆలోచించి సొంతంగా జవాబు రాయడం | 21 |
| | | 15. పాఠ్యాంశ విషయం – పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం; ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతంగా జవాబులు రాయడం | 22-23 |
| | | 16. ధారాళంగా చదువడం–అర్థం చేసుకొని చెప్పడం, రాయడం – పాఠం చదివి పట్టిక పూరించడం, ప్రశ్నలకు జవాబులు రాయడం, ప్రశ్నలకు జవాబులు రాయడం; పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయడం | 24-25 |
| | | 17. స్వీయరచన – ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతమాటల్లో జవాబులు రాయడం | 26-27 |
| | | 18. సృజనాత్మకత – పోస్టరు తయారు చేయడం | 28-29 |
| | | 19. పదజాలం – వేరుగా ఉన్న పదాలను గుర్తించడం; సొంత వాక్యాలు రాయడం; పట్టికలోని పదాలతో వాక్యాలు రాయడం | 30-31 |
| | | 20. భాషను గురించి తెలుసుకుందాం – వాక్యాలు చదివి క్రియాపదాలను పట్టికలో రాయడం; వాక్యాలు చదివి కాలాలను గుర్తించడం | 32-33 |

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

## 5వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2) - పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు

# పాఠం: 1. మన జెండా

బోధనా పీరియడ్ల సంఖ్య : 12 | కృత్యపత్రాల సంఖ్య : 10

### ఈ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు

**I. ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం, రాయడం**

- ☞ ఉన్ముఖీకరణ చిత్రం కింద ఉన్న పాఠం ఉద్దేశం పేరాను చదివి ఖాళీలను పూరించగలగడం.
- ☞ గేయం ఆధారంగా పదాలను జతపరచగలగడం.
- ☞ ఇచ్చిన భావానికి తగిన గేయ పాదాన్ని గుర్తించగలగడం.
- ☞ గేయ పాదాలను వరుస క్రమంలో రాయగలగడం.
- ☞ అపరిచిత పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలగడం.

**II. స్వీయరచన**

- ☞ ఇచ్చిన ప్రశ్నలను అర్థం చేసుకొని సొంతమాటల్లో జవాబులు రాయగలగడం.

**III. పదజాలం**

- ☞ ఇచ్చిన వాక్యాలు చదివి అనువైన పదాలు పాఠంలో వెతికి రాయగలగడం.
- ☞ పదాలకు అర్థాలు రాయగలగడం.

**IV. సృజనాత్మకత**

- ☞ ఇచ్చిన అంశంపై నినాదాలు రాయగలగడం.

**V. భాషను గురించి తెలుసుకుందాం**

- ☞ పేరా చదివి నామవాచక, సర్వనామ, విశేషణ, క్రియాపదాలు రాయగలగడం.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** — **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. మన జెండా** — **కృత్యపత్రం: 1**

కింది చిత్రాన్ని చూడండి.



అ) పై చిత్రాన్ని చూసి పదాలు రాయండి.

ఆ) కింది పేరాను చదివి ఖాళీలను పూరించండి.

భారత స్వతంత్ర పోరాటంలో మన జెండా కలిగించిన చైతన్యం, ఉత్తేజం గురించి ఈ గేయంలో ఉన్నది. మన జెండా బ్రిటీష్ వారి గుండెల్లో గుబులు పుట్టించి, హడలెత్తించిన విధం ఎటువంటిదో ఈ గేయం ద్వారా తెలుసుకుంటారు.

1. భారత స్వతంత్ర పోరాటంలో ______________ చైతన్యం, ఉత్తేజం కలిగించింది.
2. మన జెండా ______________ గుండెల్లో గుబులు పుట్టించింది.
3. ఈ గేయంలో మన జెండా ______________ కలిగించింది.
4. బ్రిటీష్ వారి గుండెల్లో ______________ పుట్టించి, హడలెత్తించింది.
5. ఈ పేరాలో ______________ గురించి ఉంది.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. మన జెండా** | **కృత్యపత్రం: 2**

అ) పాఠం చిత్రం చూడండి. దానిలోని చిత్రాలకు సంబంధించిన పదాలు గేయంలో ఉన్నాయి. వాటికి సున్నా చుట్టండి.



ఆ) కింది పదాలను గేయంలో గుర్తించి వాటి కింద గీత గీయండి.

| | |
|---|---|
| సహనం | దీపమా |
| భారత | స్మరామి |
| పవిత్ర | పరాయిపాలన |
| స్వతంత్రమా | సమరంలో |
| పర్జన్య | బ్రిటీషు |

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

**విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)**

**తరగతి: 5** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. మన జెండా** **కృత్యపత్రం: 3**

అ) గేయం ఆధారంగా కింది పదాలను జతపరచి రాయండి.

| | | |
|---|---|---|
| నమామి | త్రివర్ణకేతనమా | ____________ |
| శౌర్యకాంతితో | సత్యరూపమా | ____________ |
| స్మరామి | భారత పతాకమా | ____________ |
| శాంతి, సహనం | వెలిగిన దీపమా | ____________ |

### స్వీయరచన

1. మూడు రంగుల జెండాను స్మరించుకోవాలి అని గేయంలో ఉంది కదా! మనం తప్పకుండా స్మరించుకోవలసినవి ఇంకా ఏమిటి? ఎందుకో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. మన జెండా** | **కృత్యపత్రం: 4**

అ) కింద ఇచ్చిన భావానికి సరిపడే పాదాన్ని గేయంలో గుర్తించి రాయండి.

1. పంజరం నుండి బయటపడిన పక్షిలా ఆకాశంలోకి ఎగిరావు.

.....................................................................................................

.....................................................................................................

2. భారత భూమిపై పరాయివాళ్ళ పాలన అంతమొనర్చినావు.

.....................................................................................................

.....................................................................................................

3. పరాక్రమంలో వెలిగిన దీపం

.....................................................................................................

.....................................................................................................

4. మూడు రంగులు జెండాను స్మరిస్తున్నాను.

.....................................................................................................

.....................................................................................................

## స్వీయరచన

1. శాంతి, సహనం, సత్యంలనే మూడు లక్షణాలు జెండా కలిగి ఉన్నదని తెలుసుకున్నాం కదా! ఈ మూడు లక్షణాలలో ఏదైనా ఒక లక్షణం ఉన్నవారు ఎలా ఉంటారో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. మన జెండా** **కృత్యపత్రం: 5**

గేయం ఆధారంగా కింది గేయ పాదాలను వరుస క్రమంలో రాయండి.

స్వాతంత్ర్యం మా జన్మహక్కనీ
స్వేచ్ఛా సాధన సమరంలో
గర్జించిన పర్జన్య రావమా!
ముందు నడిచిన ప్రతాపమా

## స్వీయరచన

1. గేయంలో "యుద్ధంలో జెండా అండగ నిల్చినది" అని తెలుసుకున్నారు కదా! అట్లాగే మీకు అండగా నిల్చిన ఏదైనా సందర్భాన్ని గురించి రాయండి.

2. "ముష్కర బ్రిటీషు మత్తగజాలని" ఎవరిని, ఎందుకు అన్నారో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. మన జెండా** | **కృత్యపత్రం: 6**

## అభ్యసన కృత్యాలు

### ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం, రాయడం

అ) కింది వాక్యాలు చదువండి. గేయంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. పాఠం ఆధారంగా వరుస క్రమంలో రాయండి.

పంజర విముక్త ఖగమ్ములా
పవిత్ర భారత ధరాతలమ్మున
అంబర మెగిసిన స్వతంత్రమా!
పరాయిపాలన మంత మొనర్చి

____________________

____________________

____________________

____________________

ఆ) గేయంలో స్వతంత్రమా, ఆయుధమా ... వంటి ప్రాస పదాలు ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి.

1. ______ 2. ______ 3. ______ 4. ______

5. ______ 6. ______ 7. ______ 8. ______

ఇ) కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

తెలంగాణ రాష్ట్రం జూన్ 2వ తేది 2014న ఆవిర్భవించింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నాలను ప్రకటించింది. రాష్ట్ర జంతువుగా జింకను, రాష్ట్ర పక్షిగా పాలపిట్టను, రాష్ట్ర పుష్పంగా తంగేడుపువ్వును, రాష్ట్ర వృక్షంగా జమ్మిచెట్టును (శమీ వృక్షం) అధికారిక చిహ్నాలుగా నిర్ణయించారు. జింక తెలంగాణ ప్రజల మంచితనానికి గుర్తు. పాలపిట్టను మనం శుభ సూచకంగా భావిస్తాం. పసుపు పచ్చగా కళకళలాడుతూ ప్రకృతికి అందం తెచ్చే తంగేడు పువ్వును బతుకమ్మను పేర్చడానికి వాడుతారు.

1) పై పేరాకు పేరు పెట్టండి.

2) తెలంగాణ రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది?

3) తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నాలుగా వేటిని ప్రకటించారు?

4) పై పేరాలో 'ఆవిర్భవించింది' అనే పదానికి అర్థం ఏమిటి?

5) తంగేడు పువ్వు ప్రత్యేకత ఏమిటి?

## మూల్యాంకన కృత్యం

**కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

సురవరం ప్రతాపరెడ్డి పత్రికా రచయితయే కాక గొప్ప పండితుడు, విమర్శకుడు. జాతీయత మూర్తీభవించిన దేశభక్తుడు కూడా. ప్రజలలో విజ్ఞానాభివృద్ధి, చైతన్యం కలిగించడానికి చిరస్మరణీయమైన అనేక రచనలు చేశారు. అప్పటి సంస్థాన పరిపాలనపై 'నిజాం రాష్ట్ర పరిపాలనం' అనే పేరుతో ఒక పుస్తకం వీరు రాశారు. 1938లో 'ప్రాథమిక స్వత్వములు', యువజనుల కోసం 'యువజన విజ్ఞానం' అనే గ్రంథాలు రాశారు. 1951లో 'ప్రజావాణి' దినపత్రిక నెలకొల్పారు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికల్లో వారు మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికైనారు. బహుముఖ ప్రజ్ఞాశాలియైన వీరు 1954లో స్వర్గస్థులైనారు.

1. పై పేరాకు పేరు పెట్టండి.

2. విజ్ఞానాభివృద్ధికి, చైతన్యానికి ప్రతాపరెడ్డి ఏం చేశారు?

3. అప్పటి పరిపాలనపై రాసిన పుస్తకం ఏమిటి?

4. శాసనసభకు ఏ ప్రాంతం నుండి ఎన్నికైనారు?

5. 'బహుముఖ ప్రజ్ఞాశాలి' అంటే అర్థం ఏమిటి?

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. మన జెండా** **కృత్యపత్రం: 7**

## అభ్యసన కృత్యం

### స్వీయరచన

అ) మనం మన జెండాకు ఎందుకు వందనం చేయాలి?

ఆ) మన జెండా గొప్పదనం ఏమిటి?

# మూల్యాంకన కృత్యం

## స్వీయరచన

1. పరాయిపాలన అంతం కావడం అంటే ఏమిటో రాయండి.

2. పక్షి పంజరం నుండి బయటపడి స్వేచ్ఛగా విహరించాలని కోరుకుంటుందని గేయంలో తెలుసుకున్నాం కదా! ఎందుకో రాయండి.

3. స్వాతంత్ర్య పోరాటంలో జెండా ముందు నడిచి తన ప్రతాపాన్ని చూపింది కదా! అట్లాగే మిమ్మల్ని ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించే వారి గురించి రాయండి.

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. మన జెండా** **కృత్యపత్రం: 8**

# అభ్యసన కృత్యం

## సృజనాత్మకత / ప్రశంస

అ) మన జెండా బొమ్మ గీసి, రంగులు వేయండి. దాని గురించి కొన్ని నినాదాలు రాసి ప్రదర్శించండి.

## మూల్యాంకన కృత్యం

1. 'శాంతి', 'సత్యం'ల గురించి నినాదాలు రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** — **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 1. మన జెండా** — **కృత్యపత్రం: 9**

## అభ్యసన కృత్యాలు

### పదజాలం

అ) కింది వాక్యాలు చదువండి. వీటికి అనువైన పదాలు పాఠంలో ఉన్నాయి. వాటిని రాయండి.

1. జెండాను ఇట్లా కూడ అంటారు.
2. వెలుతురును ఇచ్చేది.
3. రామచిలుకను దీంట్లో ఉంచుతారు.
4. వీరి పాలన అంతమయ్యింది.
5. యుద్ధాన్ని ఇట్లా కూడా అంటారు.

ఆ) కింది వాక్యాలు చదువండి. గీతలు గీసిన పదాలకు అర్థాలు రాయండి.

1. ఆగష్టు 15, జనవరి 26 తేదీల్లో దేశమంతట త్రివర్ణకేతనం ఎగురవేస్తారు.
2. అంబరంలో పక్షులు ఎగురుతూ పోతున్నాయి.
3. ధరాతలం మీద మనతో పాటు ఎన్నో జీవరాశులు గూడ ఉన్నాయి.
4. వానకాలంలో ఆకాశంలో పర్జన్యాలు ముసురుకొస్తాయి.
5. పోలీసులు ముష్కరులు దొంగిలించిన సామాన్లను స్వాధీనం చేసుకున్నారు.

# మూల్యాంకన కృత్యాలు

**అ) కింది వాక్యాలు చదువండి. వీటికి అనువైన పదాలు పాఠంలో ఉన్నాయి. వాటిని రాయండి.**

1. అంబరంలో రాత్రి నక్షత్రాలు మెరుస్తాయి.

   అంబరాన్ని ఇలా కూడా అంటారు.

2. పర్జన్యాలు వర్షం పడే ముందు వస్తాయి. పర్జన్యం అనగా

3. వినాయకునికి ఈ ముఖం ఉంటుంది.

4. ఖగాలు ఆకాశంలో ఎగురుతాయి. ఖగాలు అనగా

**ఆ) కింది వాక్యాలు చదువండి. గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.**

1. రాముడు రావణునితో సమరం చేశాడు.

   సమరం =

2. భీముని ఆయుధం గద.

   ఆయుధం =

3. చిన్నతనం నుండి సహనం అలవర్చుకుంటే ఎంతో మంచిది.

   సహనం =

4. ఊర్లోని దొంగతనాలకు ప్రజలు హడలిపోయారు.

   హడలిపోయారు =

## అభ్యసన కృత్యం

### భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది పేరా చదువండి. పేరాలోని నామవాచకాలు, సర్వనామాలు, విశేషణాలు, క్రియా పదాలను గుర్తించండి.

సరోజనీనాయుడు 1879 సంవత్సరం ఫిబ్రవరి 13న హైదరాబాదులో జన్మించింది. ఆమె తండ్రి పేరు అఘోరనాథ ఛటోపాధ్యాయ. తల్లి పేరు వరద సుందరీ దేవి. ఆమె భర్త జనరల్ ముత్యాల గోవిందరాజులునాయుడు. ఆయన సుప్రసిద్ధ వైద్యుడు. 1915 సం॥లో ఆమెకు మహాత్మ గాంధీతో పరిచయం ఏర్పడింది. 1930 సం॥లో ఆయన పిలుపునందుకొని ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నది. ఆమెను ఎరవాడ జైలులో నిర్బంధించారు. అక్కడ ఆమె పూల మొక్కలకు నిత్యము నీరు పోసి వాటిని చక్కగా పెంచుతుండేది. ఆమె ఆంగ్లంలో ఎన్నో కవితలు రాసింది. ఆంగ్ల కవయిత్రిగా మంచి పేరు సంపాదించింది. అంతేగాక "భారతకోకిల" (నైటింగేల్ ఆఫ్ ఇండియా) అనే గొప్ప పేరు కూడా సంపాదించింది.

## మూల్యాంకన కృత్యం

### భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది పేరా చదువండి. పేరాలోని నామవాచకాలు, సర్వనామాలు, విశేషణాలు, క్రియా పదాలను పట్టికలో రాయండి.

మాడపాటి హనుమంతరావు గారు 1885 జనవరి 22న కృష్ణా జిల్లా, నందిగామ తాలూకాలో పొక్కునూరులో జన్మించారు. ఈయన తల్లి వెంకటసుబ్బమ్మ తండ్రి వెంకటయ్య. వీరికి 5 సంవత్సరాలు వచ్చేసరికి తండ్రి మరణించాడు. అందువలన వీరు బాల్యం నుండి మేనమామ

జమలాపురం వేంకటరావుగారి వద్ద సూర్యాపేటలో గడిచింది. గ్రంథాలయ స్థాపన కోసం, అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. స్త్రీ విద్యా వ్యాప్తి కోసం తెలుగు బోధనా భాషగా ఒక గొప్ప పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇది హైదరాబాదులో ఉంది. ఇక్కడే స్త్రీల కోసం కళాశాల, ఆంధ్ర సారస్వత పరిషత్తు, రెడ్డి హాస్టల్ మొదలగునవి నెలకొల్పబడ్డాయి. ఇవన్నియూ ఈయన సేవకు నోచుకున్నవి. వీరి ప్రజాసేవను గుర్తించిన భారత ప్రభుత్వం 1955లో 'పద్మభూషణ్' అనే ప్రసిద్ధ బిరుదునిచ్చి గౌరవించింది. ప్రజలు వారిని భక్తితో 'ఆంధ్రపితామహులు' అని స్మరించుకుంటున్నారు.

| నామవాచకం | సర్వనామం | విశేషణం | క్రియాపదం |
|---|---|---|---|
| | | | |

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

### 5వ తరగతి - తెలుగు (ప్రథమ భాష)

**విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2) - పాఠ్యాంశాల వారీగా కృత్యపత్రాలు**

## పాఠం: 2. యాదగిరిగుట్ట

**బోధనా పీరియడ్ల సంఖ్య : 12** **కృత్యపత్రాల సంఖ్య : 10**

### ఈ పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు - అభ్యసన ఫలితాలు

**I. ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని చెప్పడం, రాయడం**

☞ పాఠం ఆధారంగా విషయాలను పేరాలలో గుర్తించడం, పట్టికలో రాయడం.

☞ పేరా చదివి ప్రశ్నలు తయారు చేయగలగడం.

☞ అపరిచిత పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలగడం.

☞ పాఠం ఆధారంగా జవాబులు రాయగలగడం.

**II. స్వీయరచన**

☞ ఇచ్చిన ప్రశ్నలను అర్థం చేసుకొని సొంతమాటల్లో జవాబులు రాయగలగడం.

**III. పదజాలం**

☞ ఇచ్చిన పదాలలో వేరుగా ఉన్న పదాలను గుర్తించగలగడం.

☞ ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలు రాయగలగడం.

☞ పట్టికలో పదాలను గుర్తించి సొంతవాక్యాలు రాయగలగడం.

**IV. సృజనాత్మకత**

☞ ఇచ్చిన అంశంపై పోస్టరు తయారుచేసి ప్రదర్శించగలగడం.

**V. భాషను గురించి తెలుసుకుందాం**

☞ క్రియాపదాలు గుర్తించి, అవి ఏ కాలంలో ఉన్నాయో గుర్తించగలగడం.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)


**తరగతి: 5** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. యాదగిరిగుట్ట** **కృత్యపత్రం: 11**

కింది బొమ్మను చూడండి.



**పదజాలం**

ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. బొమ్మలో కనిపిస్తున్నదేమిటి?

2. గుడికి మీరు వెళ్ళి ఉంటారు కదా! గుడి అనగానే మనకు గుర్తుకువచ్చే కొన్ని పదాలు రాయండి.

3. మీకు తెలిసిన కొన్ని పుణ్యక్షేత్రాల పేర్లు రాయండి.

4. సాధారణంగా గుడిలో జరిగే కొన్ని కార్యక్రమాల పేర్లు రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. యాదగిరిగుట్ట** | **కృత్యపత్రం: 12**

**అ) పేరా చదువండి. కింది వాక్యాలకు సరైన పదాలను పేరాలో గుర్తించండి. రాయండి.**

మన పూర్వీకులు ప్రకృతి శక్తినే దేవుడిగా భావించారు. అందుకే మనుషుల ఆవాసాలకు దూరంగా కొండలపై, గుట్టలపై, సముద్ర, నదీ తీర ప్రాంతాలలో, అడవులలో ప్రశాంతంగా ప్రార్థించాలని అనుకున్నారు. అందుకే ఆ ప్రదేశాలలో గుళ్ళు కట్టారు. కొలిచారు. మొక్కారు. మొక్కులు తీర్చుకున్నారు. ఆ గుళ్ళు కీర్తికెక్కినయి. ఇలా కీర్తికెక్కినదే తెలంగాణలోని గొప్ప పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట.

1. పెద్ద పెద్ద రాళ్ళతో కూడిన ఎత్తైన ప్రదేశం ____________________
2. నదులన్నీ చివరగా కలిసే చోటు, ఉప్పునీరు కలిగినది ____________________
3. మనకు త్రాగునీరు, సాగునీరు అందించే పెద్ద నీటి వనరు ____________________
4. దట్టమైన చెట్లతో, జంతువుల ఆవాసంగా ఉండేది ____________________
5. భగవంతుడిని విగ్రహ రూపంలో ఉంచి పూజించే చోటు ____________________

**ఆ) కింది పదాలకు సమానమైన అర్థాన్నిచ్చే పదాలను పాఠంలో వెతికి రాయండి. గుర్తించండి.**

| | | | |
|---|---|---|---|
| గుడి | దారి | చూడటం | గొప్పతనం |
| స్నానం | గుట్ట | పండుగ | పెళ్ళి |
| తల వెంట్రుకలు | విడిది | | |

**ఇ) కింది పదాలను పాఠంలో గుర్తించండి.**

| | | |
|---|---|---|
| అష్టోత్తర శతకలాశాభిషేకం | బ్రహ్మోత్సవాలు | పర్యాటకశాఖ |
| ప్రాధాన్యత | విశ్వాసం | స్వయంభువు |
| క్షేత్రం | దూరదర్శన్ | |

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. యాదగిరిగుట్ట** | **కృత్యపత్రం: 13**

అ  పేరా చదువండి. కింది వాక్యాలను సరిచేసి రాయండి.

ఋష్యశృంగుని కొడుకైన యాదర్షి హనుమంతుని ఆశీస్సులతో ఈ గుట్టపైన తపస్సు చేశాడని పురాణ కథలో ఉన్నది. యాదర్షి తపస్సుకు మెచ్చిన నరసింహస్వామి ప్రత్యక్షమై "భక్తా! ఏమి కావలెనో కోరుకో" అని అడిగాడు. దానికి యాదర్షి "నాకు ఎటువంటి కోరికలు లేవు, కాని మీ రూపాన్ని దర్శించుటకే నేను తపస్సు చేశాను. నా కోరిక ఒక్కటే. మీరు ఈ గుట్టపైననే వెలసి, మావంటి ఎందరో భక్తులకు నిత్యం దర్శనమివ్వాలి" అని యాదర్షి కోరుకున్నాడు. ఆయన కోరిక ప్రకారం నరసింహస్వామి యాదగిరిగుట్టపై వెలిశాడు. అప్పటి నుంచి ఆ గుట్టను యాదర్షి పేరు మీద 'యాదగిరి గుట్ట' అని పిలుస్తున్నారు.

1. ఋష్యశృంగుని కొడుకైన యాదర్షి శ్రీరాముని ఆశీస్సులతో ఈ గుట్టపైన తపస్సు చేశాడు.

   ______________________________

2. యాదర్షి కోరిక ప్రకారం వెంకటేశ్వర స్వామి యాదగిరిగుట్టపై వెలిశాడు.

   ______________________________

3. యాదగిరిగుట్టకు ఆ పేరు నరసింహస్వామి వల్ల వచ్చింది.

   ______________________________

4. యాదర్షి తపస్సుకు మెచ్చి హనుమంతుడు ప్రత్యక్షమైనాడు.

   ______________________________

## స్వీయరచన

ఆ) యాదగిరిగుట్టపై స్వామి వారి దీక్ష స్వీకరిస్తారు అని తెలుసుకున్నారు కదా! మీ గ్రామంలో ఏయే దేవతల దీక్షలు స్వీకరిస్తారో, వారెలాంటి పూజా కార్యక్రమాలు చేస్తారో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. యాదగిరిగుట్ట** **కృత్యపత్రం: 14**

అ) పేరా చదువండి. కింది పట్టికను పూరించండి.

నరసింహ ఆలయంలో స్వామి వారికి ప్రతినెల స్వాతి నక్షత్రం రోజున అష్టోత్తరశత కలశాభిషేకం జరుగుతుంది. ఉగాది రోజున స్వామి వారికి తిరువీధి సేవచేసి, పంచాంగ శ్రవణం జరుపుతారు. శ్రీరామనవమి, హనుమజ్జయంతి, శ్రీకృష్ణాష్టమి పండుగలకు పవిత్రోత్సవాలు జరుపుతారు. ప్రతి సంవత్సరం ఆలయంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఫాల్గుణ శుద్ధ విదియ నుండి ద్వాదశి వరకు 11 రోజులు ఈ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీవారి ఎదుర్కోళ్ళు, కళ్యాణం, రథోత్సవం కన్నుల పండుగగా జరుగుతాయి.

| సమయం/ తిథి/ పండుగ | చేసే కార్యక్రమాలు/ ఉత్సవాలు |
|---|---|
| స్వాతి నక్షత్రం | |
| ఉగాది | |
| మార్చి, ఏప్రిల్ నెలలు | |
| శ్రీరామనవమి | |
| హనుమజ్జయంతి | |
| శ్రీకృష్ణాష్టమి | |

## స్వీయరచన

ఆ) యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి కదా! మీ గ్రామంలో గొప్పగా జరిగే ఉత్సవం గురించి మీ సొంతమాటల్లో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. యాదగిరిగుట్ట** **కృత్యపత్రం: 15**

అ) పేరా చదువండి. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

భక్తులు యాదగిరిగుట్టపైకి చేరుకోవడానికి రెండు తొవ్వలు ఉన్నాయి. ఒకటి మెట్ల తొవ్వ. మరొకటి బస్సులు పోయే తొవ్వ. గ్రామాల నుంచి వచ్చే చాలా మంది భక్తులు మెట్లు ఎక్కి గుట్టమీదున్న గుడికి చేరుకుంటారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల బస కోసం దేవస్థానం కమిటీవాళ్ళు గదులు కట్టించారు. తెలంగాణ పర్యాటక శాఖ కూడా భక్తుల కోసం గుట్టపై గదుల వసతిని కల్పిస్తున్నది. ఇక్కడికి వచ్చే భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, దేవుడిని దర్శనం చేసుకుని, లడ్డు, పులిహోర ప్రసాదాలు స్వీకరించి గుట్ట కిందికి చేరుకుంటారు.

1. గ్రామాల నుండి వచ్చే భక్తులు ఎక్కువగా ఉపయోగించే తొవ్వ ఏది?

______________________________

2. భక్తులకు గదుల వసతిని కల్పిస్తున్న వారు ఎవరు?

______________________________

3. భక్తులు స్వామి వారికి ఏమి సమర్పిస్తారు?

______________________________

4. 'దారి' అని అర్థం వచ్చే పదం ఏది?

______________________________

5. భక్తులకు యాదగిరిగుట్టలో లభించే ప్రసాదాలు ఏవి?

______________________________

## స్వీయరచన

ఆ) సాధారణంగా దూర ప్రాంతం నుండి వచ్చే ప్రయాణికుల కోసం పుణ్యక్షేత్రాలు గాని, ప్రయాణ ప్రాంగణాలు అంటే బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు గాని కొన్ని వసతులు ఏర్పాటు చేస్తాయి. అవి కల్పించే సౌకర్యాల గురించి సొంతమాటల్లో రాయండి.

## అభ్యాస కృత్యాలు

### ధారాళంగా చదువడం - అర్థం చేసుకొని ప్రతిస్పందించడం

అ) పాఠం చదువండి. కింది విషయాలు ఏ పేరాలో ఉన్నవో వివరాలు పట్టికలో రాయండి.

| విషయం | విషయం ఉన్న పేరా సంఖ్య |
|---|---|
| యాదగిరిగుట్ట వివరాలు | |
| యాదగిరిగుట్టకు ఆ పేరు రావడం | |
| గుట్ట మీద ఉన్న గుళ్ళ వివరాలు | |
| యాదగిరిగుట్టలో జరిగే ఉత్సవాలు | |
| గుట్టపై ఉన్న సౌకర్యాలు | |

ఆ) కింది పేరా చదువండి. ప్రశ్నలు తయారు చేయండి.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు. అది మన రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో ఉన్నది. ఈ క్షేత్రంలో శ్రీ ఆంజనేయస్వామి స్వయంభువుగా వెలిశాడు. కొండగట్టు క్షేత్రం కరీంనగర్ నుండి నిజామాబాదు వెళ్ళే దారిలో జగిత్యాలకు 15 కి.మీ.ల దూరంలో ఎత్తైన కొండమీద ఉన్నది. ఇక్కడ స్వామివారిని ప్రతిరోజు చాలామంది భక్తులు దర్శనం చేసుకుంటారు. ఇక్కడి ఆంజనేయస్వామి సగం నరసింహస్వామి ముఖంతో ఉత్తరాభిముఖుడై ఉన్నాడు. ఆంజనేయస్వామి భక్తులు హనుమాన్ దీక్ష స్వీకరించి 41 రోజుల పాటు నిష్ఠతో ఉంటారు. ఎలాంటి శారీరక, మానసిక రుగ్మతలైనా స్వామివారి దర్శనంతో తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. దీనికి దగ్గరలోనే జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయానికి చెందిన ఇంజనీరింగ్ కళాశాల కూడా ఉన్నది. కొండగట్టు అంజన్నపై భక్తితో కవులు శతకాలు కూడా రాశారు.

1) ______________________

2) ______________________

3) ______________________

4) ______________________

## మూల్యాంకన కృత్యాలు

**అ) పాఠం చదువండి. రాయండి.**

1. పాఠంలో ఉన్న పుణ్యక్షేత్రం పేరు

2. యాదగిరిగుట్టకు ఆ పేరు రావడానికి కారణం

3. గుట్ట మీద ఉన్న ప్రధానమైన గుడులు

4. గుట్టపై ప్రధానంగా జరిగే ఉత్సవాలు

5. యాదగిరిగుట్ట పేరుకు ఉన్న ప్రాధాన్యతకు ఉదాహరణలు

**ఆ) పేరా చదువండి. జవాబులు రాయండి.**

బాసర గ్రామంలో సరస్వతి దేవి ఆలయం ఉంది. ఇది భారతదేశంలోని అతి ప్రాచీన సరస్వతీ ఆలయాల్లో ఒకటి. ఇక్కడ సరస్వతితో పాటు లక్ష్మి, కాళి విగ్రహాలు కూడా ఉన్నాయి. మహాభారత కాలంలో వ్యాసుడు ఇక్కడ ఈ విగ్రహాలను ప్రతిష్ఠించాడని చెబుతారు. వ్యాసుడి పేరు మీదుగానే గ్రామం పేరు 'వ్యాసపురి'గా తరవాత 'వాసర'గా మారి చివరగా 'బాసర'గా స్థిరపడింది. ఇక్కడికి చాలా మంది భక్తులు అక్షర శ్రీకారం చేయించుకోవడానికి వస్తారు. బాసర ప్రస్తుతం నిర్మల్ జిల్లాలో ఉంది. హైదరాబాద్‌కు 200 కి.మీ. దూరంలో గోదావరి తీరాన ఉంటుంది. రైలు, బస్సు మార్గాలో బాసర చేరుకోవచ్చు.

1. బాసర గ్రామ ప్రత్యేకత ఏమిటి?

2. బాసరకు ఆ పేరు ఎలా వచ్చింది?

3. భక్తులు సరస్వతి ఆలయానికి రావడానికి కారణం ఏమిటి?

4. బాసర ఏ నది తీరంలో ఉంది?

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)


తరగతి: 5 తెలుగు (ప్రథమ భాష)

పాఠం: 2. యాదగిరిగుట్ట కృత్యపత్రం: 17

## అభ్యాస కృత్యాలు

### స్వీయరచన

1. యాదగిరిగుట్ట గురించి రాయండి.

2. పుణ్యక్షేత్రంలో ఏదైనా ఉత్సవం జరిగినప్పుడు అక్కడ ఎట్లా ఉంటుందో రాయండి.

3. పుణ్యక్షేత్రాలు లేదా ఉత్సవాలకు వెళ్ళేటప్పుడు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలి?

## మూల్యాంకన కృత్యాలు

1. మీరు చూసిన ఒక పుణ్యక్షేత్రం లేదా ప్రసిద్ధ ప్రాంతం యొక్క విశేషాలను రాయండి.

2. ఉగాది రోజున స్వామి వారి ఆలయంలో పంచాంగ శ్రవణం జరుపుతారని చదివారు కదా! మీ ఇంట్లో ఉగాది ఎలా జరుపుతారో రాయండి. ఉగాది కాకుండా మీరు ఇంకా ఏఏ పండుగలు జరుపుకుంటారు? ఎలా జరుపుతారో రాయండి.

3. గోశాలకు గోవులను దానం చేయడం అనేది గొప్ప లక్షణం. అయితే వేటిని దానం చేయడం వల్ల అందరికీ మేలు జరుగుతుందో రాయండి.

# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. యాదగిరిగుట్ట** | **కృత్యపత్రం: 18**

## అభ్యాస కృత్యం

**సృజనాత్మకత**

అ) దేవాలయాలలో ఉత్సవాలు జరిగేటప్పుడు ఆ వివరాలు అందరికి తెలుపుటకు పోస్టర్లు అంటిస్తారు. అటువంటి పోస్టర్ ఒకటి చూడండి.

**శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం**

**వేములవాడ, కరీంనగర్ జిల్లా.**

**మహాశివరాత్రి ఉత్సవాలు**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడలో తేది : 17-02-2015 రోజున మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తారు. కాబట్టి భక్తజనులందరూ పాల్గొని కల్యాణాన్ని తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించి భగవంతుని అనుగ్రహాన్ని పొందగలరని కోరడమైనది.

కల్యాణం జరిగే తేది : 17-02-2015
సమయం : రాత్రి 12 గంటలకు
స్థలం : రాజరాజేశ్వరస్వామి దేవాలయం,
వేములవాడ, కరీంనగర్ జిల్లా.

ఇట్లు
ఆలయ కమి,
శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయం,
వేములవాడ.

ఆ) మీ గ్రామంలోని దేవాలయంలో లేదా గ్రామంలో జరిగే ఉత్సవం గురించి పోస్టర్ తయారు చేయండి. ప్రదర్శించండి.

# మూల్యాంకన కృత్యం

1. మీ పాఠశాలలో జరుపదలుచుకున్న వార్షికోత్సవం గురించి పోస్టర్ తయారు చేయండి. ప్రదర్శించండి.

2. యాత్రాస్థలం లేదా ఉత్సవాలు జరుగుతున్నప్పుడు భక్తులు, యాత్రికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో తెలిపేలా సూచనలతో కూడిన పోస్టరు తయారు చేయండి. ప్రదర్శించండి.

## రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. యాదగిరిగుట్ట** **కృత్యపత్రం: 19**

## అభ్యాస కృత్యాలు

### పదజాలం

అ) కింది పదాల వరుసలో వేరుగా ఉన్న పదానికి '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | బ్రహ్మ | విష్ణువు | యాదర్షి | ఈశ్వరుడు |
| 2. | రథోత్సవం | కల్యాణోత్సవం | బ్రహ్మోత్సవం | ఏకాదశి |
| 3. | ఆదిలాబాద్ | యాదగిరిగుట్ట | కరీంనగర్ | వరంగల్ |
| 4. | శ్రీరామనవమి | జాతర | హనుమజ్జయంతి | శ్రీకృష్ణాష్టమి |

ఆ) కింది పదాలు పాఠంలో ఉన్నాయి. ఈ పదాలున్న వాక్యాలు చదువండి. వాటి అర్థం గ్రహించి సొంత వాక్యాలు రాయండి.

1. ప్రసిద్ధిపొందిన : ______________________

2. దర్శించుట : ______________________

3. దేదీప్యమానం : ______________________

4. వసతి : ______________________

5. కీర్తించడం : ______________________

6. ఉత్సవాలు : ______________________

## మూల్యాంకన కృత్యాలు

అ) కింది పదాల వరుసలో వేరుగా ఉన్న పదానికి సున్నా '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | సముద్రం | నది | చెరువు | అడవి |
| 2. | మార్చి | ఆదివారం | ఏప్రిల్ | నవంబర్ |
| 3. | లడ్డు | పులిహోర | తలనీలాలు | దద్ధోజనం |
| 4. | ఛానల్ | గుడి | భక్తులు | పూజ |
| 5. | విదియ | ద్వాదశి | ఫాల్గుణం | ఏకాదశి |

ఆ) పాఠంలో ఉన్న కొన్ని పదాలు ఇవ్వడం జరిగింది. వాటి అర్థం గ్రహించి సొంతవాక్యాలు రాయండి.

1. నిత్యం : ______________________
2. మహిమ : ______________________
3. విశ్వాసం : ______________________
4. కళ్యాణం : ______________________
5. ఆచారం : ______________________
6. సేవ : ______________________

ఇ) పాఠంలో వచ్చిన కొన్ని పదాలు గళ్ళలో ఉన్నాయి. వాటిని గుర్తించి వాటితో వాక్యాలు రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సం | వ | త్స | రం | ము | ఆ |
| పు | ణ్య | క్షే | త్రం | ఉ | న |
| నే | ప్ర | బ | స | గా | వా |
| ఆ | కృ | మ | వం | ది | యి |
| ల | తి | స | ము | ద్రం | తీ |
| యం | త | ర | పం | డు | గ |

______________________

______________________

______________________

______________________

______________________

______________________

______________________

______________________

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాదు.

విద్యా సంవత్సరం 2020-21 (లెవల్ 2)

**తరగతి: 5** | **తెలుగు (ప్రథమ భాష)**

**పాఠం: 2. యాదగిరిగుట్ట** | **కృత్యపత్రం: 20**

## అభ్యసన కృత్యాలు

### భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది వాక్యాలు చదువండి. క్రియా పదాలను పట్టికలో రాయండి.

1. ఇక్బాల్ బంతి ఆట ఆడుతున్నాడు.
2. సంయుక్త పాట పాడింది.
3. అమ్మ రేపు కొత్త బట్టలు కొని తెస్తుంది.

పట్టికను నింపారు కదా!

**'పాడింది'**, ఈ పదం జరిగిపోయిన పనిని గురించి తెలుపుతుంది కదా! ఇట్లా జరిగిపోయిన పనిని గురించి తెలిపే పదాలున్న వాక్యాలను 'భూతకాలపు' వాక్యాలు అంటారు.

**'ఆడుతున్నాడు'**, ఈ పదం జరుగుతున్న పనిని తెలుపుతుంది కదా! ఇట్లా జరుగుతున్న పనిని గురించి తెలిపే పదాలున్న వాక్యాలను "వర్తమాన కాలపు" వాక్యాలు అంటారు.

**'కొనితెస్తుంది'** ఈ పదం జరుగబోయే పనిని తెలుపుతుంది కదా! ఇట్లా జరుగబోయే పనిని గురించి తెలిపే పదాలున్న వాక్యాలను 'భవిష్యత్ కాలపు' వాక్యాలు అంటారు.

ఆ) కింది వాక్యాలు చదువండి. ఏ కాలంలో ఉన్నాయో రాయండి.

1. ఆదిత్య రేపు హైదరాబాదు వెళతాడు. ______________________
2. గీత సినిమా చూసింది. ______________________
3. సౌమ్య పాఠం చదువుతున్నది. ______________________

# మూల్యాంకన కృత్యాలు

## భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది వాక్యాలు చదువండి. క్రియాపదాలను పట్టికలో రాయండి.

1. రాజు బడికి వెళుతున్నాడు.
2. మహాలక్ష్మి రేపు ఊరికి వెళ్తుంది.
3. రాణి బట్టలు ఉతికింది.
4. జాన్ మైదానంలో క్రికెట్ ఆడుతున్నాడు.
5. రహీం ప్రార్థన చేశాడు.
6. రవి ఆసుపత్రికి వెళ్లాడు.

| జరిగిన పని | జరుగుతున్న పని | జరగబోయే పని |
|---|---|---|
| | | |

ఆ) కింది వాక్యాలు చదువండి. ఏ కాలంలో ఉన్నాయో రాయండి.

1. సీత పుస్తకం చదివింది. ______________
2. బేబి పాయసం తింటున్నది ______________
3. రేపు మా ఊరికి సర్కస్ రాబోతున్నది. ______________
4. మణి ఈ పనిని రేపు పూర్తి చేస్తాడు. ______________
5. రాహుల్ సినిమా చూశాడు. ______________
6. జ్యోత్స్న బట్టలపై డిజైన్లు కుడుతున్నది. ______________
7. మేరీ చర్చికి వెళ్ళింది. ______________
8. వచ్చే వారం మా పాఠశాల విద్యార్థులం పిక్నిక్ వెళ్తున్నాం. ______________
9. రాజయ్య కొడుకును మందలిస్తున్నాడు. ______________
10. విజయ్ కూరగాయలు అమ్మాడు. ______________

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు